

.తూంకుంట మున్సిపాల్టీ పారిశుద్ధ్య కార్మికులకు, ఇతర సిబ్బందికి ఉచితంగా దుస్తులను పంపిణీ చేసిన శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్,పాల్గొన్న తదితరులు

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు, సిబ్బందికి ఉచితంగా దుస్తుల పంపిణీ

..శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్

**శామీర్‌పేట, నవంబరు 9, ప్రభాతవార్త:** తూంకుంట మున్సిపాల్టీ పారిశుద్ధ్య కార్మికులకు, ఇతర సిబ్బందికి ఉచితంగా దుస్తులను శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్ పంపిణీ చేశారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పారిశుద్య కార్మికులు సుమారు 80మందికి చీరెలు, బట్టలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా వినోద్‌కుమార్‌జైన్ పాల్గొని ఆయనతో పాటు పాల్గొని వారికి పంపిణీ చేశారు. ప్రతి ఏటా సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుద్ద కార్మికులకు ఏదో రకంగా సేవలు అందించటం జరుగుతుందన్నారు. గత ఏడాదిలో దుప్పట్లు, ఈ సారి చీరెలు, బట్టలు పంపిణీ చేసినట్లు మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్ తెలిపారు. మున్సిపల్ కార్మికులు వారికి దుస్తులు అందజేసినందుకు దన్యవాదాలు తెలిపి వారికి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ కౌన్సిలర్ బి.రాజుయాదవ్, నాయకులు టిఆర్ రవీందర్‌గౌడ్, పరమేశ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## జగదాంబ సేవాలాల్ మహరాజ్‌ల విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 9, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో నూతనంగా నిర్మించిన శ్రీ జగదాంబమాత, శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ గార్ల విగ్రహా ప్రతిష్టాపన పూజలు రెండో రోజు కొనసాగాయి. రెండో రోజున ప్రతిష్టమండపదేవతా పూజ, చండీ హవనం, ప్రతిష్టాంగ హోమం పూజలు జరిగాయి. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమాల్లో భాగంగా హోమం పూజల్లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్ దంపతులు, బిజెపి జాతీయ నాయకుడు నానావత్ బిక్కునాథ్ నాయక్ దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ జి. గోవింద్ నాయక్ దంపతులతో పాటు పలువురు హోమం పూజల్లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తండా నాయకుడు రాంసింగ్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు తారాసింగ్‌నాయక్, సీతారాం నాయక్, కిషాన్ నాయక్, జితేందర్ నాయక్‌లతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన అంబేద్కర్‌కు 239వ నిత్యపూల కార్యక్రమంలో పాల్గొని రాజ్యాంగపీఠికపై ప్రమాణం చేస్తున్న లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు సంజీవ్‌చౌహాన్ తదితరులు (ప్రభాతవార్త-ఘట్‌కేసర్)

# బొమ్మరాసిపేట్‌లో డంపింగ్‌యార్డు పెట్టవద్దు..

## రైతులు, నాయకులు మల్కాజ్‌గిరి ఎంపి ఈటలకు వినతిపత్రం



బొమ్మరాసిపేట్‌లో డంపింగ్‌యార్డు పెట్టవద్దని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేసిన నాయకులు,రైతుల దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 9, ప్రభాతవార్త:** బొమ్మరాసిపేట్ గ్రామంలో డంపింగ్‌యార్డు పెట్టవద్దని ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌ను పలువురు నాయకులు, రైతులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఆదివారం మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌ను శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్, పొన్నాల్ గ్రామాల బిజెపితో పాటు పలు పార్టీల నాయకులు, రైతులు ఎంపి ఈటల రాజేందర్ నివాసంకు వెళ్లి బొమ్మరాసిపేట్‌లో డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లాలని వారు కోరుతూ ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. తూంకుంట మున్సిపాల్టీకి సంబంధించి బొమ్మరాసిపేట్ గ్రామంలోని ప్రభుత్వ భూమిలో డంపింగ్‌యార్డు ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు సర్వే చేసినట్లు,ప్రతిపాదనలు పంపారని దీన్ని బొమ్మరాసిపేట్, పొన్నాల్ గ్రామాల ప్రజలు, రైతులు, అన్ని పార్టీల నాయకులు సైతం డంపింగ్‌యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తున్నారని అన్నారు. బొమ్మరాసిపేట్‌లో డంపింగ్‌యార్డును ఏర్పాటు చేయకుండ సంబంధిత మున్సిపల్, రెవెన్యూ అధికారులతో, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి బొమ్మరాసిపేట్, పొన్నాల్ గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని ఎంపి ఈటలను వారు కోరారు. డంపింగ్‌యార్డు ఏర్పాటు చేస్తే మాత్రం భూగర్భజలాలు కలుషితం అవుతాయని, చెరువు నీరు కూడ కలుషితం అవుతాయని, వ్యవసాయ పరంగ పంటల నష్టం వాటిల్లుతుందని, గ్రామాల ప్రజలు కూడ దుర్వాసనలతో అనారోగ్యంకు గురవుతారని వారు ఎంపి ఈటల ముందు మొరపెట్టుకున్నారు. బొమ్మరాసిపేట్‌లో డంపింగ్‌యార్డు ఏర్పాటును సంబంధిత అధికారులు వెంటనే విరమించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణముదిరాజ్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి రాయి శ్రీకాంత్‌రెడ్డి, గ్రామాల నాయకులు, రైతులు కె.సత్యనారాయణ, కె.శ్రీను, వి.బాలేశ్, ఎన్. నాగిరెడ్డి, టి. నర్సింహ్మారెడ్డి, టి. రాఘవరెడ్డి, బి.విజయ్, ఎం.రాజు, జి.పర్వతాలు, ఎన్.మనోహర్, పి.చిన్నవెంకటేశ, అయ్యన్నగారి లక్ష్మారెడ్డి, వై.కృష్ణారెడ్డి, కె.స్వామి, ఎండి జహంగీర్, ఎం.భాస్కర్‌రెడ్డి, కె.మహేందర్‌రెడ్డి, ఎస్.సాయిరెడ్డి, కె.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన కొరకు యంనంపేట్‌లో 4కే రన్

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 9, ప్రభాత వార్త:** పోచారం మున్సిపాలిటీ యంనంపేట్‌లో క్యాన్సర్‌పై అవగాహన కొరకు మెల్విన్ ఫిట్‌నెస్ స్టూడియో, సెయింట్ ఆంథోనీస్ షేరింగ్ కేర్ ఆధ్వర్యంలో ఆదివారం 4కే రన్ నిర్వహించారు. యంనంపేట్ రాక్‌వుడ్స్ స్కూల్ నుండి ఘట్‌కేసర్‌లోని శివారెడ్డిగూడ వరకు తిరిగి రాక్‌వుడ్ స్కూల్ వరకు 4కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా 4కే రన్ నిర్వహకులు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే పెద్ద సంఖ్యలో చిన్నారులు క్యాన్సర్ బారిన పడుతున్నారని దీంతో వారి భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో క్యాన్సర్ సోకిన చిన్నారుల కోసం పెద్ద ఎత్తున నిధులు సేకరించి నవంబర్ 14న చిల్డ్రన్స్ డే సందర్భంగా బాధితులకు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంథోని హైస్కూల్ కరస్పాండెంట్ క్రిష్టియనా కులీడన్, జార్జ్ కులీడన్, మెల్విన్ ఫిట్‌నెస్ స్టూడియో ప్రతినిధి మెల్విన్ కులీడన్, సుమన్ కాటమరాజు, మార్టినా కులీడన్, వినయ్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్తపై చిత్త శుద్ధి ఏదీ..!

అయ్యప్ప కాలనీలో లోపించిన పారిశుధ్యం

**నందిగామ నవంబరు 9, ప్రభాతవార్త:** నందిగామ గ్రామపంచాయతీ పరిధిలోని అయ్యప్ప దేవాలయ పరిసర ప్రాంతాలలో, అంతిరెడ్డి గూడ పృథ్వీ కాలనీలో పారిశుధ్యం లోపించి కంపు కొడుతున్న పట్టించుకునే దిక్కే కరువైందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆధ్యాత్మిక కేంద్రమైన అయ్యప్ప కాలనీలో జనవాసాల మధ్య వ్యర్థాలతో నిండి పరిసరాలు చెత్తాచెదారంతో, ప్లాస్టిక్ కవర్లతో నిండి ఈగలకు దోమలకు నివాస యోగ్యమైంది. పృథ్వీ కాలనీలో వ్యర్థపు నీరు రహదారుల పైకి రావడంతో వచ్చిపోయే బాటసారులకు, వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పడకేసిన ప్రత్యేక పాలనలో అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



## పెండింగ్ బిల్లులు క్లియర్ చేయండి

ఎస్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్‌గౌడ్

**కొడంగల్,నవంబరు 9, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూటీఎస్) వికారాబాద్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్‌గౌడ్ అన్నారు.కాచిగూడ హైద్రాబాద్‌లో జరిగిన స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణా స్టేట్ 79వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ అప్‌గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలల్లో జిహెచ్ఎం పోస్టులు మంజూరీ చేయాలని అలాగే అపరిమిత ప్రైమరీ స్కూళ్ళలో అసిస్టెంట్ పోస్టులు మంజూరీ చేయాలని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షనర్ జిపిఎఫ్ నిధులు టీఎస్‌జిఎల్ఐసి నిధులు సరండర్, లీవులు తదితర అన్ని రకాల పెండింగ్ బిల్స్‌ను క్లియర్ చేయాలని అన్నారు.ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు అనుగుణంగా నూతన డిఎస్సిని వెంటనే ప్రకటించి ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు బేసిక్ పే కల్పిస్తూ రెగ్యులరైజర్ చేయాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న ఐదు డిఎలను వెంటనే ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.పాండు,రాష్ట్ర కౌన్సిలర్లు పవన్‌కుమార్,ఎండీ.షఫీ పాల్గొన్నారు.

# ఘనంగా గ్యార్మీ షరీఫ్ వేడుకలు



జెండా ప్రతిష్ట చేపడుతున్న ముస్లీం సోదరులు



అన్నదానం అందజేస్తున్న అంజుమాన్ గులాబీ ముస్తఫా కమిటి

**ఆమనగల్లు, నవంబరు09, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని పీర్ల మసీద్ కాలనీలో మెహబూబ్ సుభాని దర్గా వద్ద ఆదివారం ముస్లీం సోదరులు గ్యార్మీ షరీఫ్ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరుపుకున్నారు. అంజుమనే గులాబీ ముస్తఫా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈవేడుకలకు పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు, జెండా ప్రతిష్ట వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మహబూబ్ సుభాని దర్గా వద్ద నుండి జెండాలతో పట్టణ వీధులు గుండా ఊరేగింపు జరిపారు. మత గురువు ఆఫీస్ మోలానా వాహేద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు సలాం, దువాతోపాటు అంజుమనే గులామే ముస్తఫా కమిటీ ఆధ్వర్యంలో ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జామియా మజీద్ అధ్యక్షులు మొహమ్మద్ మాసూమ్, మైనార్టీ సోదరులు సయ్యద్ ఖలీల్, అలీబెగ్, చోటే బెగ్ ,జబ్బార్, బాబా షర్ఫుద్దీన్, నయీం, రజాక్, అఫ్జల్, షఫీ ఉల్లా, ఎజాస్, అలీమ్, కలీం, అఫ్సర్, హాఫీజ్, నాసర్, అంజుమనే గులామే కమిటీ సభ్యులు అక్రమ్ బేగ్, బాబా, బాబా, అజహర్, అబ్బాస్, అమీర్ పాషా, అసద్, అంజద్, సోహెబ్, సోహెల్ ,గౌస్, రావుఫ్,పాషా, ముధసిర్, ముజంమిల్, ఆబేద్, ముబాషిర్, రిజ్వాన్, తదితరులు ఉన్నారు



భజన కార్యక్రమాల్లో పాల్గొన్న సేవా సమితి సభ్యులు

## భక్తిశ్రద్ధలతో చాతుర్మాస పూజలు

**కొడంగల్,నవంబర్ 9, ప్రభాత వార్త:** ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి అద్వర్యంలో శనివారం రాత్రి చాతుర్మాస పూజలు ఘనంగా నిర్వహించారు.నాలుగు నెలలపాటు సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ క్రమంలో పట్టణంలోని రత్నకళ నివాసంలో శ్రీవేంకటేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించారు .హనుమాన్ చాలీసా పారాయణం,లింగాష్టక పారాయణం నిర్వహిస్తూ స్వామివారికి మంగళహారతులు అందించారు.ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భక్తిభావం పెరుగుతుందని ఆధాత్మిక సేవా సమితి వ్యవ స్థాపకులు.అధ్యక్షులు డాక్టర్ హీరాలాల్ అన్నారు.దీంతో మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందని అన్నారు.కార్యక్రమంలో ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యన్నారాయణ వ్రతాలు

**శంకర్‌పల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త :** శంకర్ పల్లిలోని డీఎంఆర్ ఫంక్షన్ హాలులో సామాజిక సమరసత వేదిక శంకర్ పల్లి ఆధ్వర్యంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వక్త, అఖిల భారతీయ సాహితీ పరిషత్ ప్రచార కార్యదర్శి భాస్కరయోగి మాట్లాడుతూ గ్రామాలకు అతీతంగా కులాలకు అతీతంగా ఇటువంటి దైవ కార్యక్రమాలు నిర్వహించడం హిందూ బంధువుల గొప్పదనం అని శ్లాఘించారు. సత్యనారాయణ స్వామి అంటే అర్థం నారాయణుడిని సత్యం అని నమ్మడం అని తెలిపారు. ప్రపంచంలో హిందూ మతం మాత్రమే గడ్డి పోచ నుండి పరమాత్మ వరకు అంతా దైవ స్వరూపం అని భావిస్తుంది. భగవంతుడు సర్వాంతర్యామి అనే భావన ప్రపంచానికి హిందూమతం ప్రబోధిస్తుంది. నేడు పిల్లలలో దేశ భక్తి, ఆధ్యాత్మిక చింతన పెంపొందించేలా తల్లి తండ్రులు బాధ్యత తీసుకోవాలి. పిల్లలు తల్లిదండ్రుల నియంత్రణలో ఉండాలి తప్పితే సినిమా డైరెక్టర్లు సినిమా హీరోల నియంత్రణలో ఉండకూడదు. దేవుణ్ణి ప్రశాంతత,సంతృప్తి, సంతోషంతో ఆరాధించాలి. కుడి చేత్తో చేసింది ఎడమ చేయికి, ఎడమ చేత్తో చేసింది కుడి చేతికి తెలువకుండా దాన ధర్మాలు చేయాలని సూచించారు. దాన,ధర్మాలు పేరుకోసం చేయరాదు,కేవలం ధర్మం వృద్ధి చెందేలా మాత్రమే ఉండాలో.విశ్వాసం లేకుండా దేవుని పూజిస్తే దైవ శక్తి పనిచేయదని తెలిపారు. కార్యక్రమం చివరలో గోమాతను పూజించి భక్తులకు గోమాత విశిష్టతను తెలియజేశారుఈ కార్య క్రమంలో 121 దంపతులు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా శ్రీనివాస్ రావు, వెంకటేశ్వర రావు, జిల్లా ప్రచారక్ రమేష్, పాలమూరు విభాగ్ సహకార్య వాహ్ అనంతరెడ్డి, హరి సర్వోత్తం, ళీళీళీ కార్య కర్తలు నాగిరెడ్డి, తిగుళ్ల నర్సింలు, శ్రీపాల్ రెడ్డి, జైరాం రెడ్డి, గోపాల్, కనకయ్య,అచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,వైభవ్ ఆకాష్, సామాజిక సమరసత వేదిక శంకరపల్లి ఖండ బాధ్యులు కవ్వగూడెం శ్రీను,ఈశ్వరయ్య నందు,లక్ష్మారెడ్డి మరియు పూజారులు రాజు, పవన్ వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.



# కడ్మూరులో కనులపండుగలా శివపార్వతుల కళ్యాణం



కడ్మూరులో జరుగుతున్న శివపార్వతుల కళ్యాణం దృశ్యం

**పూడూరు, నవంబరు 9,ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామ శివాలయంలో ఆదివారం శ్రీ శివపార్వతుల కళ్యాణం కన్నులపండుగలా జరిగింది.మూడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా చివరిరోజు వేదపండితులు శివానందం,మల్లిఖార్జున్,రాజుల మంత్రోత్సరణలు,బాజా భజంత్రీల మధ్య పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అంగరంగవైభవంగా నిర్వహించారు.ముందుగా ఎదుర్కోళ్ల కార్యక్రమం చేపట్టారు.ఉదయం 7గంటలనుండి స్వామివారి రథోత్సవం ఊరేగింపు ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా భక్తులు అడుగడుగునా కొబ్బరికాయలు,గుమ్మడి కాయలు కొడుతూ,దండకాలు వేస్తూ స్వామి వారికి స్వాగతం పలుకుతూ గ్రామంలోని వీధులన్ని కలియ తిప్పారు. సాయంత్రం స్వామివారి పల్లకీ సేవా,పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు.స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు రంగారెడ్డి ,వికారాబాద్ ,మహబూబ్‌నగర్ జిల్లాలలోని గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు .శనివారం రాత్రి గొల్లూరుగూడ,రేగడి దోస్వాడ ,కడ్మూర్,మిట్టకంకల్ గ్రామాలకు చెందిన భజన మండలీలు పాల్గొని శ్రీరాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించా రు.దీంతో గ్రామం అంతా శివనామ స్మరణతో మార్మోగింది.విశ్రాంత ఎంఇఓ అర్కా వెంకట్‌రెడ్డి,అర్కా యాదిరెడ్డి,అర్కా మాణిక్యరెడ్డి,అర్కా సత్యనారాయణరెడ్డిలు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించా రు.అనంతరం ఉత్సవాలకు సహకరించిన దాతలను ఆలయకమిటీ సభ్యులు సన్మానించారు.



రథోత్సవం ఊరేగింపు

# ఘనంగా జరిగిన శివపార్వతుల కల్యాణోత్సవం



శివాలయంలో శ్రీశివపార్వుతుల కల్యాణోత్సవం సందర్భంగ ముందుగా పూజలు అందుకున్న దృశ్యం



శ్రీశివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ ఎద్దు లక్ష్మినాగేశ్‌యాదవ్, భక్తుల దృశ్యం

..పాల్గొన్న మాజీ సర్పంచు, భక్తజనం

**శామీర్‌పేట, నవంబర్ 9, ప్రభాత వార్త:** తూంకుంటలోని గడీల భవాని రామలింగేశ్వరస్వామి దేవాలయం (శివాలయం) లో శివపార్వతుల కల్యాణోత్సవం ఘనంగా కన్నుల పండుగగా జరిగింది. ఆదివారం మధ్యాహ్నం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని స్థానిక గడీల శివాలయం (శ్రీభవాని రామలింగేశ్వరస్వామి)లో కార్తీకమాసంను పురస్కరించుకుని ఆ దేవాలయంలో శ్రీశివపార్వతుల కల్యాణత్సోవాన్ని బ్రాహ్మణోత్తములు ఘనంగా నిర్వహించారు. దీనికి ముందుగా మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ ఎద్దు లక్ష్మినాగేశ్‌యాదవ్ (దంపతులు) శ్రీస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆ తరువాత కల్యాణోత్సవంలో వారు భక్తులు కూర్చున్నారు. ఈ సందర్భంగా కల్యాణమహోత్సవాన్ని తిలకించటానికి వారి కుటుంబ సభ్యులతో పాటు గ్రామ, పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు విచ్చేశారు. కల్యాణోత్సవం అనంతరం ఆలయంలో ఆ తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది. దీనిలో వారితో పాటు భక్తులు శ్రీశివపార్వతులను భక్తులు, పలువురు దర్శించుకుని పూజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



తూంకుంటలోని గడీల భవాని రామలింగేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన శివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్ దంపతులు,పాల్గొన్న భక్తులు



శ్రీరమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో జరుగుతున్న సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

## భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం

**శామీర్‌పేట, నవంబర్ 9, ప్రభాత వార్త:** అలియాబాద్ చౌరస్తా సమీపంలో ఉన్న శ్రీరమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో ఆదివారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఘనంగా జరిగాయి. ఆదివారం కార్తీకమాసంను పురస్కరించుకుని భక్తులు శ్రీసత్య నారాయణస్వామి ఆలయంకు విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకుని పలువురు దంపతులు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసి శ్రీసత్యనారాయణస్వామి వ్రతమహోత్సవాలను ఘనంగ నిర్వహించారు. పలువురు దంపతులు పాల్గొని సామూహికంగ నిర్వహించిన శ్రీసత్యనారాయణస్వామి వ్రత పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీరమాసహిత సత్య నారా యణస్వామి ఆలయం కార్తీకమాసం సందర్భంగ భక్తులతో కిటకిట లాడింది. ఆలయ ధర్మకర్తపల్లె రాములుగౌడ్ ఆధ్వర్యంలో సామూహిక సత్య నారాయణస్వామి వ్రతాలు ఘనంగా జరిగాయి. బ్రాహ్మణ వేద పండితులు సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. శ్రీస్వామి వారిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.